క్లుప్తంగా

అనుమానాస్పదంగా ఉంటే సమాచారం ఇవ్వండి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఈబీ సీఐ సునీల్‌కుమార్

ఆమదాలవలస: ఆటోల్లో ఎక్కువ లగేజీతో గంజాయి రవాణా చేస్తున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్‌ఈబీ సీఐ కె. సునీల్‌కుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీపాలపోలమ్మతల్లి ఆటో స్టాండ్‌లో ఆటోడ్రైవర్లకు ప్రేరణ కార్యక్రమంలో భాగంగా శనివారం అవగాహన కల్పించారు. సారా, గంజాయి, మద్యం అక్రమంగా తరలిస్తే.. ఆటోను కూడా సీజ్ చేయాల్సి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌ఈబీ సిబ్బంది రమణమూర్తి, కలీగ్, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



సూచనలిస్తున్న పర్యవేక్షకుడు చిన్నరాజులు

జలుమూరు: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జలుమూరు పీహెచ్‌సీ పర్యవేక్షకుడు చిన్నరాజులు అన్నారు. తమ్మయ్యపేట, హుస్సేనుపురం గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేశారు. వేడి నీరు తాగాలన్నారు. ఆరోగ్య సమస్యలు వస్తే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీబాయి, చినమ్మ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని తిరువీధి



తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుని తిరువీధి ఉత్సవాన్ని చైత్రశుద్ధ ఏకాదశి పురస్కరించుకుని శనివారం ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులను అలంకరించి తిరువీధి చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరి

ఆమదాలవలస రూరల్: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందే రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ నెల 30వ తేదీలోగా ఎలెక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈకేవైసీ) చేయించుకోని రైతులు సమీపంలో గల సీఎస్‌సీ సెంటర్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకేవైసీ చేయించుకోని రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో ఉందని సరిచూసుకుని రైతులు వేలిముద్రలు వేసుకోవాలని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో విష్ణుసహస్ర నామ పారాయణం

పొందూరు: మండలంలోని లైదాం గ్రామంలో శివానంద ధర్మక్షేత్రంలో రామలీలా కల్యాణ మహోత్సవాలు, సీతారామ మహోయజ్ఞం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగం శనివారం నవగ్రహారాధన, కోటి విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ పూజలు వేదుల రఘుశంకరశాస్త్రి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. లైదాం, తుంగపేట, పొందూరు, రాపాక, సంతకవిటి తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

అట్టలు, పెన్నుల పంపిణీ

సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో 1973–74లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 55 మందికి విద్యా సామగ్రి శనివారం అందజేశారు. అట్టలు, పెన్నులను ఎంఈఓ ఎం.వి.రమణ పంపిణీ చేశారు. హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు సత్యారావు, అప్పారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నేతింటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

నరసన్నపేట: నరసన్నపేటకు వచ్చే పైప్‌లైన్ దేవాది వద్ద శిథిలం కావడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, పనులు జరుగుతున్నాయని సర్పంచ్ బూరల్లి శంకర్ శనివారం తెలిపారు. దేవాదిలో ఒకరు ఇంటి పనులు చేస్తున్న సందర్భంగా జేసీబీ ఆపరేటర్ పైపలైన్‌ను ధ్వంసం చేశారన్నారు. వెంటనే స్పందించి పనులు చేపట్టామని, సోమవారం ఉదయానికి నీటి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. వార్డు సభ్యుడు కృష్ణప్రసాద్ తో కలిసి పనులను పరిశీలించారు.



మెళియాపుట్టి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి



సరుబుజ్జిలి: ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

మహిళలకు ఆర్థికంగా అండ



నరసన్నపేట: చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, తదితరులు

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- లబ్ధిదారులకు ఆసరా చెక్కుల పంపిణీ..

నరసన్నపేట: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వారిని అన్నింటా మహారాణులుగా చూడటమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం వైఎస్సార్ ఆసరా సభ ఎంపీపీ ఆరంగి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గంలోని 5128 సంఘాలకు వైఎస్సార్ మూడో విడత ఆసరా కింద రూ.34 కోట్ల నిధులు జమ చేస్తున్నారన్నారు. నరసన్నపేట మండలానికి 1572 సంఘాలకు రూ.11.41 కోట్ల నిధులు సభ్యులకు లబ్ధి చేకూరిందన్నారు. చెక్కును జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డ్వాక్రా మహిళలతో కలిసి ఎమ్మెల్యే అందించారు.

దమ్మున్న నాయకుడు సీఎం జగన్..

ఇచ్చిన మాటను, ఎన్నికల మానిఫెస్టోను అమలు చేస్తున్న దమ్మున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మహిళ పక్ష పాతిగా ఉంటూ మహిళలకు అన్ని పథకాల్లో అందలం ఎక్కిస్తున్నారన్నారు. కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ చంద్రబాబు మోసకారి అని, ఆయనకు నమ్మి ఒకసారి ఓటు వేసి ఐదేళ్లు అవస్థలు పడ్డారన్నారు. మళ్లీ ఆయన మాయ మాటలకు మోసపోవద్దన్నారు. మండలంలోని నలు మూలల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తారు ఉషారాణి, లుకలాపు రవి, పుట్టా ఆదిలక్ష్మి తదితరులు ప్రసంగించారు. పొందరి కార్పొరేషన్ చైర్మన్ రాజాపు హైమావతి, వెలుగు ఏపీ కొండలరావు, మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోటి ప్రభాకరరావు, సురంగి నర్సింగరావు, సతివాడ రామినాయుడులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతీమహిళా లక్షాధికారి కావాలన్నదే జగనన్న ధ్యేయం

మెళియాపుట్టి: మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రతీమహిళ లక్షాధికావాలన్నదే సీఎం జగన్ మోహన్‌రెడ్డి తపన అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ఆవరణలో శనివారం వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో 10434 మందికి రూ.5.81 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అర్హతేప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుందన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిశేఖం చేశారు. ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ, ఏపీఎం లలిత, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, కోప్షన్ సభ్యుడు భాస్కరదాస్, ట్రికార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మాధవరావు, మండల నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, పల్లి యోగి, కె.శశిభూషణరావు, పి.జయముని రావు, ఎంపీటీసీ పోలాకి జయంతి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఎంఈఓ దేవేంద్రరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పేరు వింటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు

సరుబుజ్జిలి: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేరు వింటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఎద్దేవా చేశారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా సరుబుజ్జిలిలో రూ.43528180 చెక్కును మహిళలకు శనివారం పంపిణీ చేశారు. 21 పంచాయతీల నుంచి భారీగా మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవినాగ్ మాట్లాడుతూ పథకాలన్ని మహిళల పేరిట అందించడంతో ప్రతిపక్ష నాయకులకు నచ్చడంలేదన్నారు. మరలా పథకాలు వర్తించి, మహిళల గౌరవం పెరగాలంటే సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ అధ్యక్షుడు కొవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి చాందిని వెంకటసూర్య, ఎంపీటీసీ ఇల్లాకుల ఈశ్వరమ్మ, డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతి, వైకేపీ ఏపీఎం కమలకుమారి పాండ్యన్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్కళ్ దివస్



దాస్, గజపతి, నీలకంఠదాస్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పాతపట్నం: స్థానిక దిగువ కంద్రవీధిలో ఉన్న మండల పరిషత్ ఒడియా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భీమ్‌సేన్ పండా ఆధ్వర్యంలో ఒడిశా ఉత్కళ్ దివస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రహల్లాద పుల్లాయ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే ఒడిశా రాష్ట్రం ఏర్పడిందన్నారు. జిల్లాలో 120 మందిని ఉత్కళ వలంటీర్లుగా నియమించామని, 1 నుంచి 10వ తరగతి వరకు ఒడియా విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నారన్నారు. మధుసూదన దాస్, కృష్ణచంద్ర గజపతి, నీలకంఠ దాస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. ఎంఈఓ సీహెచ్ మణి కుమార్, నాగులపల్లి శ్రీనివాసరావు, భాస్కరమిశ్రో, రవి ప్రసాద్ పాత్రో, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కొత్తూరు: గ్రామ సచివాలయాల్లో గ్రేడ్–3గా పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లను ప్రభుత్వం గ్రేడ్–2 సర్వేయర్లుగా అప్‌గ్రేడ్ చేయడంపై కొత్తూరు తాలూక సర్వేయర్‌ల సంఘం ప్రతినిధులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం జీఓ నంబర్ 161 ప్రకారం గ్రామ సర్వేయర్లను పునర్వ్యవస్థీకరణ చేసిందన్నారు. దీంతో వేగంగా ఉద్యోగోన్నతలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కొత్తూరు తాలూక సర్వేయర్‌ల సంఘం అధ్యక్షుడు అల్లు తిరుపతి రావు, ఉపాధ్యక్షుడు పి.ప్రశన్నకుమార్, కార్యదర్శి జి.మిన్నారావు, సహాయ కార్యదర్శి జి.మహేష్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: మండలంలోని 11కేవీ బడ్డేపల్లి ఫీడర్ మరమ్మతులు, కొమ్మలు తొలగించటంలో భాగంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.భయ్యానాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాతినవారివీధి, కొత్తకోటవారివీధి, మోనింగివారివీధి, కామేశ్వరి కల్యాణ మండపం, కాజీరోడ్డుతోపాటు మండల పరిధిలోని పెద్దజొన్నవలస, చిన్నజొన్నవలస, మునగవలస, అక్కులపేట, జీకేవలస, సైలాడ, పొన్నాంపేట, రామచంద్రపురం, రాధాకృష్ణాపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్




ప్రహరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతోపాటు అభివృద్ధి పనులు కూడా చురుగ్గా నిర్వహిస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బీ నిధులు రూ.20 లక్షలతో బంగ్లా చుట్టూ నిర్మించిన ప్రహరీని, ఉర్లాంలో ఉపాధి నిధులు రూ.22 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే భవనం, అలాగే కోమర్తిలో జగనన్న లేఅవుట్లో ఇళ్ల పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.


ఈ సందర్భంగా ఆయన కోమర్తిలో మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ అందిస్తూ మరోవైపు ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులు నిర్వహిస్తుందన్నారు. ఉర్లాం వద్ద ఉప్పరిపేటకు చెందిన మహిళలు తమ గ్రామానికి వెళ్లే రోడ్డు దారుణంగా ఉందని శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిధులు మంజూరు అయ్యాయని కాంట్రాక్టర్లు ముందుకు రాని కారణంగా పనులు ఆలస్యం అవుతుందని, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఉర్లాంలో ఆర్‌బీకే భవనం నిర్మాణానికి స్థలాన్ని ఉర్లాం జమిందార్ కుటుంబ సభ్యులు వితరణ చేశారని సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి తెలిపారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైసీపీ నాయకులు పంగ బావాజీ నాయుడు, చీపురు కృష్ణ, కనపల శేఖరరావు, ఉంగటి రాజారావు, లుకలాపు కృష్ణంనాయుడు, లుకలాపు రఘునాథరావు, రాడ శ్రీనివాసుల నాయుడు, జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు బాజ్జీ , దేవాది సర్పంచ్ మంతిన రాము, ఆర్‌అండ్‌బీ, గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దాలయ్య



పాతపట్నం: పాతపట్నం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యు.దాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పాతపట్నం కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా బి.ఇ.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా జి.రామోహన్‌రావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.రమణ, గ్రంథాలయ కార్యదర్శిగా ఎస్.రవికుమార్, సంస్కృతిక కార్యదర్శిగా ఎం.వేణుగోపాల్‌తోపాటు పది మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను కోర్టు సిబ్బంది అభినందించారు.

విద్యుత్ స్తంభాలు, లైట్లు వేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కాంతారావు

పొందూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని పాడైన స్తంభాలను, ఆగిపోయిన లైట్లను వెంటనే వేయాలని జెడ్పీటీసీలో లోలుగు కాంతారావు ఎలక్ట్రికల్ ఏఈ దుర్గాప్రసాద్‌కు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు పూర్తిగా పాడైపోవడంతో ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో ఉన్నాయన్నారు. వెంటనే లైన్‌మన్లు, జూనియర్ లైన్‌మన్లతో సర్వే చేయించి లైట్లు, స్తంభాలను ఏర్పాటు చేయించాలన్నారు. సర్వసభ్య సమావేశానికి తహసీల్దార్, ఎంపీడీఓ హాజరుకాకపోవడంతో ఎందుకు ఈ సర్వసభ్య సమావేశం పెట్టారని మండల పరిషత్ కార్యాలయం పరిపాలనాధికారి మరళీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చే రేషన్ ఎందుకు పూర్తిస్థాయిలో రావటం లేదని సీఎస్‌డీటీని నిలదీశారు. బియ్యం మాత్రమే ఇస్తున్నారని, కందిపప్పు, పంచదార ఎందుకివ్వడం లేదని సర్పంచ్ మొకర శంకర్, పలువురు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకెళ్లారురు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు ఎక్కడ అవసరమో అక్కడే పనులు త్వరగా పూర్తి చేయించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. కేసవదాసుపురం పంచాయతీలో ఏఎస్ఎం సేవలు సక్రమంగా లేవని సర్పంచ్ శంకర్ తెలిపారు. కోటిపల్లి గ్రామానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కావాలని, తుంగపేట కాలనీలో రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

రహదారి మరమ్మతు పనులు పూర్తి

ఎల్.ఎన్.పేట: మండలంలోని అలికాం–బత్తిలి ప్రధాన రహదారి మరమ్మతు పనులు శనివారంతో పూర్తి చేశారు. మండలంలోని స్కాట్‌పేట నుంచి బొర్రంపేట వరకు రూ.36 లక్షల ఖర్చుతో గోతులు పూడ్చే పనులు ఆర్‌అండ్‌బీ అధికారులు చేపట్టారు. తురకపేట, శ్యామలాపురం, మల్లికార్జునపురం, బొర్రంపేట, ముంగెన్నపాడు, రావిచెంద్రి, ఎల్.ఎన్.పేట, స్కాట్‌పేట, పెద్దకొల్లివలస ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేపట్టారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



సారవకోట: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎం

సారవకోట: పదో తరగతి పరీక్షలకు అంతా సిద్ధం చేసినట్లు ఎంఈఓ ఎం.వి.రమణ తెలిపారు. సోమవారం నుంచి పది పరీక్షలు నిర్వహించనున్నారు. సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని హెచ్‌ఎం రామకృష్ణతో కలిసి శనివారం పరిశీలించారు. మండలంలోని సారవకోట, బుడితి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సారవకోట, అలుదు, చిన్నకిట్టాలపాడు ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, నవరబొంతు ఆశ్రమ పాఠశాల, నవతేజ పాఠశాల విద్యార్థులు 287 మంది, బుడితి ఉన్నత పాఠశాలలో బుడితి, పాగోడు ఉన్నత పాఠశాలలు, విజయ గాయిత్రి పాఠశాల విద్యార్థులు 191 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉపాధ్యాయులు సత్యారావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రామకృష్ణ ఉన్నారు.

ఐదు కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు

నరసన్నపేట: మండలంలోని పదో తరగతి పరీక్షలు ఐదు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శాంతారావు శనివారం తెలిపారు. 1,215 మంది విద్యార్థులను కేటాయించామన్నారు. స్థానిక పెద్దపేట వీధిలోని రవీంద్రభారతి, మెయిన్ రోడ్డులోని నారాయణ, జమ్ము కూడలిలోని సెయింట్ క్లారెట్, కాలేజీ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పరీక్షలు జరగనున్నాయన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదు

సరుబుజ్జిలి: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకూడదని ఎంఈఓ డి.బాలరాజు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం పరిశీలించారు. తరగతి గదుల్లో వెలుతురు, తాగునీరు, వైద్యం విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న రాగిమాల్ట్ పంపిణీని పరిశీలించారు. హెచ్‌ఎం బొత్స వెంకటరమణ, సీఆర్పీ బెండి చిన్నారావు పాల్గొన్నారు.

జంబ్లింగ్‌లో తేడాలు!

ఆమదాలవలస: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి జరగనున్నాయి. ఆమదాలవలస మండలం, మున్సిపాలిటీలో పరీక్షల కోసం ఆరు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 1004 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక్కడ జంబ్లింగ్ విధానం పాటించారు. ఈ విధానంలో పట్టణంలోని రెండు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి కేటాయింపులు తేడాగా వచ్చాయని, కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు శనివారం ఆరోపించాయి. అశోక, ఎస్‌వీఎస్ పాఠశాలల విద్యార్థులకు జంబ్లింగ్ విధానం వర్తించలేదని తెలిపాయి. ఎస్‌వీఎస్ స్కూల్‌కు చెందిన 60 మంది విద్యార్థులు అశోక స్కూల్‌లో, అశోక స్కూల్‌కు చెందిన 21 మంది విద్యార్థులు ఎస్‌వీఎస్ పాఠశాలలో పరీక్ష రాసేందుకు కేంద్రాలు కేటాయించారు. ఈ రెండు పాఠశాలల విద్యార్థులకు పరస్పరం మార్పిడి చేసేలా జాబితాలు విడుదల చేశారు. మిగతా పాఠశాలలకు చెందిన విద్యార్థులను మాత్రం పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో సర్దుబాటు చేశారు. ఈ రెండు పాఠశాలల విద్యార్థుల కేటాయింపు ఒకేచోట ఎలా జరిగిందని కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పాఠశాలల విద్యార్థులంతా ఒకే కేంద్రంలో ఎలా కేటాయింపులు జరిగాయని ప్రశ్నిస్తున్నారు. ఆ విషయమై డీఈఓ పగడాలమ్మ వద్ద ప్రస్తావించగా.. పరీక్ష రోల్ అలాట్‌మెంట్ తమ పరిధిలో లేదని, విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి వస్తుందన్నారు. ఈ రెండు కేంద్రాల్లో అలా కేటాయింపులైనా.. ఒకే వరుసలో విద్యార్థులు ఉండరని, వేరే పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా ఉంటారన్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఇన్విజిలేటర్లుగా ఉంటారని పేర్కొన్నారు.



కొత్తూరు: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కల్యాణం.. కమనీయం



నరసన్నపేట: బాలసీమలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కొత్తూరు: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కొత్తూరులోని సీతారామ ఆలయంలో శనివారం సీతారాముల కల్యాణాన్ని వైస్‌ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, శ్రీదేవి దంపతులు నిర్వహించారు. అధిక సంఖ్యలు మహిళలు పాల్గొన్నారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సారవకోట: మండలంలోని గుమ్మపాడు పంచాయతీ అగదల గ్రామంలోని రామ మందిరంలో శనివారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. మందిరం 10వ వార్షికోత్సవాన్ని శ్రీరామనవమి నుంచి మూడురోజులపాటు నిర్వహిస్తారు. దీంట్లో భాగంగా శనివారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ చేపట్టారు.

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామంలోని పెద్దదేవాంగుల వీధిలో అన్నసమారాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మూడురోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు గ్రామపెద్దలు తెలిపారు.

నరసన్నపేట: మండలంలోని బాలసీమ రామాలయంలో సీతారాముల కల్యాణం శనివారం రాత్రి నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆరంగి శ్రీను, రఘుపాత్రుని బుజ్జి తదితరులు పాల్గొన్నారు. జమ్ము గ్రామంలోని రామమందిరంలో సర్పంచ్ వాన గోవిందరావు, డాక్టర్ రెడ్డి సంధ్య ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు.



మెళియాపుట్టి: అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

వేతనదారులందరికీ ఉపాధి కల్పించాలి

నరసన్నపేట: వేతనదారులకు రోజువారీ వేతనం కేంద్ర ప్రభుత్వం రూ.272లకు పెంచిందని, దీని ప్రకారం గ్రామాల్లో ఫీల్డ్‌అసిస్టెంట్లు మార్కింగ్‌లు ఇవ్వాలని డ్వామా ఏపీడీ సైలజ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాలుగు మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో శనివారం సమీక్ష నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్‌ను సిద్ధం చేయాలని సూచించారు. వేతనదారులు అందరికీ పనులు కల్పించాలని ఆదేశించారు. నరసన్నపేట ఎంపీడీఓ బి.మధుసూదనరావు, జలుమూరు, పోలాకి, నరసన్నపేట, సారవకోట మండలాల ఏపీఓలు పాల్గొన్నారు.

నేటినుంచి తిరుక్కల్యాణ మహోత్సవాలు

పొందూరు: మండలంలోని మజ్జిలిపేట గ్రామంలో కోదండరామస్వామి వారి దేవాలయంలో ఈ నెల 2 నుంచి కోదండరామస్వామి వారి తిరుక్కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నామని ఆలయ ప్రధాన అర్చకులు రామానుజదాసు శనివారం తెలిపారు. 2న కోదండరామస్వామికి అభిషేకం, రథోత్సవం, 3న నిత్య హోమం, స్తోత్ర పారాయణం, 4న నిత్య హోమం, ద్రవిడ వేదపారాయణం, 5న సదస్యోత్సవం, దోపిడి ఉత్సవం, 6న వసంతోత్సవం, పుష్పయాగం కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.